APTEL /26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 9 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 గురువారం 26 ఫిబ్రవరి 2026 వెల : 05/-




వెలిగొండ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు

2లో

## స్పెషల్ ఫోకస్






## పాఠ్యాంశం తొలగిస్తాం

సుప్రీం సీరియస్‌పై కేంద్రం

2లో

పారిశ్రామికాభివృద్ధికి

## 'క్లస్టర్' వ్యూహం

ఉద్యోగాల కల్పనపై మంత్రి లోకేష్ కీలక ప్రకటన

- క్లస్టర్ల విధానంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల గుర్తించామన్న మంత్రి లోకేశ్
- ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలకు 'నైపుణ్యం' పోర్టల్



మిగతా 2లో...

## భారత జెండా రంగులతో వెలిగిపోయిన ఇజ్రాయెల్ పార్లమెంట్

# మోదీకి అరుదైన గౌరవం

2లో

- ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని నరేంద్ర మోదీ
- తన పర్యటన చారిత్రకమని, ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయని విశ్వాసం
- ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న తొలి భారత ప్రధాని



(ఫిబ్రవరి 25) : ప్రధాని నరేంద్ర మోదీ తన ఇజ్రాయెల్ పర్యటనపై స్పందిస్తూ, ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందన్న పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2017 తర్వాత మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించడం ఇది రెండోసారి. ఈ పర్యటన చారిత్రకమని, ఇరు దేశాల



## సీఎం రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ భేటీ

2లో

హైదరాబాద్, (ఫిబ్రవరి 25) : అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యులు శంతను నారాయణ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. బుధవారం

సూపర్ సిక్స్ హామీలన్నీ

# అమలు చేస్తాం

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి, (ఫిబ్రవరి 25) : ఏపీ శాసనమండలిలో 'ఆడబిడ్డ నిధి' పథకం అమలుపై వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నలు లేవనెత్తారు. 'ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారు.. ఇచ్చే ఉద్దేశం ఉందా' అని ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ప్రశ్నించారు. జూన్ 2024 నుంచే పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో బాండ్లు ఇచ్చారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి గుర్తుచేశారు. సభ్యుల ప్రశ్నలకు ఎంఎస్‌ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. ఆడబిడ్డ నిధి పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పింఛన్ల మొత్తాన్ని పెంచిందని మంత్రి వివరించారు. వృద్ధాప్య పింఛన్లను 3 వేల నుంచి 4 వేల రూపాయలకు పెంచామని, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఖర్చు చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం



2లో

బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ ప్రయాగ్‌రాజ్ పర్యటన కోసం 50 మంది సిబ్బంది

## కేంద్రమంత్రి తీవ్ర ఆగ్రహం

- డైరెక్టర్ ప్రయాగ్‌రాజ్ పర్యటనకు 50 మంది సిబ్బందిని కేటాయించాలని ఆదేశాలు
- సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన ఆదేశాలు
- వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని కేంద్రం షోకాజ్ నోటీసు

(ఫిబ్రవరి 25) : తన ప్రయాగ్‌రాజ్ పర్యటన ఏర్పాట్ల కోసం బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ వివేక్ బంజల్ చేసిన డిమాండ్లు వైరల్ కావడంతో కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. అతడికి కేంద్రం షోకాజ్ నోటీసు జారీ చేసింది. వివేక్ బంజల్ తీరుపై కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రవర్తన ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, అధికారి వివరణ ఆధారంగా అతడిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. వివేక్ బంజల్ ప్రయాగ్ రాజ్ పర్యటన కోసం వివిధ పనుల నిమిత్తం 50 మంది బీఎస్ఎన్ఎల్ సిబ్బందిని కేటాయించాలని డిప్యూటీ మేనేజర్ స్థాయి అధికారి నుంచి ఆదేశాలు వచ్చాయి. రైల్వే స్టేషన్‌లో దిగినప్పుడు స్వాగతం పలకడం మొదలు వివిధ పనుల కోసం సిబ్బంది ఉండాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. స్వాగతం పలకడం, ఆలయ సందర్శన కోసం ఏర్పాట్లు, బోట్ రైడ్స్ సమన్వయం, టవల్స్, అండర్ గార్మెంట్లు, నూనె, దువ్వెన, స్నానం కిట్లు, మతపరమైన



కార్యకలాపాల కోసం రవాణా సౌకర్యాలు, ఫొటోలు తీయడం, వాహనాల్లో వాటర్ బాటిల్స్, చాక్లెట్లు, స్నాక్స్ ఉండేలా చూడాలని ఆదేశాలు వచ్చాయి. ఈ విస్తృత సన్నాహాలకు సంబంధించిన ఆర్డర్ ఆన్‌లైన్‌లో వెలుగులోకి రావడంతో

2 పేజీలో

## ఆ అధికారులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




అమరావతి, (ఫిబ్రవరి 25) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో ప్రాధాన్య పోస్టుల్లో పనిచేస్తున్న 2018 గ్రూప్ వన్ పరీక్ష నుంచి ఎంపికైన అధికారులను ఫోకల్ పోస్ట్ నుంచి రిలీవ్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ అధికారులందరూ వెంటనే సంబంధిత శాఖ అధిపతి వద్ద రిపోర్ట్ చేయాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు. ఈ రోజు(బుధవారం) రాత్రి ఏడు గంటల్లోపు ఇందుకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరారు. అయితే, గ్రూప్ వన్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై ఏపీ హైకోర్టు విచారణ చేస్తోంది. ఫోకల్ పోస్టులో ఉన్న 2018 గ్రూప్-1 అధికారులందరినీ అప్రాధాన్య పోస్టుల్లోకి

2లో

20 నెలల్లోనే

## 14 కొత్త డయాలసిస్ కేంద్రాలు

మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి, (ఫిబ్రవరి 25) : ఏపీలో డయాలసిస్ కేంద్రాల సంఖ్య పెంపుపై శాసనమండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానం ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,721

- మిగతా 2లో...

# పారిశ్రామికాభివృద్ధికి 'క్లస్టర్' వ్యూహం..

(ఫిబ్రవరి 25) : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసి, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం 'క్లస్టర్ బేస్డ్' విధానంతో ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. సూపర్–6 హామీల్లో భాగంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై ప్రభుత్వ ప్రణాళికను ఆయన వివరించారు. ఈ కొత్త విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, కడప–చిత్తూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్, నెల్లూరులో గ్లాస్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైసెస్ వంటి క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకే చోట ప్రధాన పరిశ్రమలతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పడం ద్వారా బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించడమే తమ లక్ష్యమని వివరించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో తయారయ్యే ప్రతి 100 ఏసీలలో 50 మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయని, డైకిన్, ఎల్జీ వంటి కంపెనీలు తమకు అవసరమైన కోర్సులను ఐటీఐలలో ప్రవేశపెట్టాలని కోరాయని చెప్పారు. పరిశ్రమల భాగస్వామ్యంతో కోర్సుల కరిక్యులమ్ మార్చి, యువతకు నాణ్యమైన శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, న్యాక్ ద్వారా 73,000 మందికి శిక్షణ ఇవ్వగా, వారిలో 40,000 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు.

యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలు సులభంగా కల్పించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఒక వినూత్న పోర్టల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ప్రపంచంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత టెక్నాలజీతో ఈ పోర్టల్ పనిచేస్తుందని, దీని ద్వారా యువత తమ నైపుణ్యాలను స్వయంగా అంచనా వేసుకోవచ్చని, రెస్యూమ్ తయారు చేసుకోవచ్చని, ఆన్‌లైన్ కోర్సులు నేర్చుకోవచ్చని వివరించారు. ఏఐ ట్యూటర్ ద్వారా ఇంటర్వ్యూలకు కూడా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటివరకు నిర్వహించిన 1,587 జాబ్ మేళాల ద్వారా 1,08,747 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. నిర్మాణ రంగంలో ప్రపంచస్థాయి కార్మికులను తయారు చేసేందుకు న్యాక్‌ను 90 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేస్తామని మంత్రి లోకేశ్ సభకు హామీ ఇచ్చారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేసి ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించడమే తమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

# భారత జెండా రంగులతో వెలిగిపోయిన ఇజ్రాయెల్ పార్లమెంట్... మోదీకి అరుదైన గౌరవం

స్నేహానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని ఆయన అభివర్ణించారు. మోదీ పర్యటన సందర్భంగా ఇజ్రాయెల్ ఘన స్వాగతం పలికింది. "ప్రధాని మోదీకి స్వాగతం పలకడానికి ఇజ్రాయెల్ మొత్తం ఉత్సాహంగా ఉంది. ఆయన ఇజ్రాయెల్‌కు నిజమైన స్నేహితుడు" అని ఆ దేశ ప్రతిపక్ష నేత యాయిర్ లాపిడ్ పేర్కొన్నారు. దీనికి తోడు, మోదీ గౌరవార్థం ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెస్సెట్' భవనాన్ని మంగళవారం రాత్రి భారత త్రివర్ణ పతాక రంగులతో దేదీప్యమానంగా అలంకరించారు. ఈ గౌరవానికి మోదీ ధన్యవాదాలు తెలుపుతూ, నెస్సెట్‌లో ప్రసంగించేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. స్థానిక మీడియా కూడా మోదీ పర్యటనకు విశేష ప్రాధాన్యత ఇచ్చింది. ప్రముఖ దినపత్రిక 'ది జెరూసలేం పోస్ట్' తన ముఖచిత్రంలో మోదీ ఫొటోను ప్రచురించి, "నమస్తే, రెండు ప్రాచీన దేశాలు కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాయి" అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌లతో సమావేశమై కీలక అంశాలపై చర్చలు జరపనున్నారు. రక్షణ, భద్రత, వ్యవసాయం, నీటి నిర్వహణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించడంపై దృష్టి సారిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించనున్నారు. అలాగే అక్కడి ప్రవాస భారతీయులతో కూడా ఆయన సమావేశం కానున్నారు. ఈ పర్యటన ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తుందని మోదీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# పాఠ్యాంశం తొలగిస్తాం.. సుప్రీం సీరియస్‌పై కేంద్రం

న్యూఢిల్లీ, (ఫిబ్రవరి 25) : ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశంలోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి.

ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశంలో..

ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ నగదు రహిత వైద్య సహాయం

**– పీఎం రాహత్ పథకాన్ని విస్తృతంగా వినియోగించాలి**

**– రవాణాశాఖ అధికారి, మునిసిపల్ కమిషనర్లు, రోడ్లు మరియు భవనాలు శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులను సూచించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

నంద్యాల, ఫిబ్రవరి 25 : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ, నగదు రహిత వైద్య చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా రవాణాశాఖ అధికారి, మునిసిపల్ కమిషనర్లు, రోడ్లు మరియు భవనాలు శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తొలి 7 రోజుల్లో ఒక్కొక్కరికి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. పోలీసుల ధృవీకరణ అనంతరం సాధారణ గాయాల కేసుల్లో 24 గంటల పాటు, తీవ్ర గాయాల కేసుల్లో 48 గంటల పాటు స్థిరీకరణ వైద్య సేవలు అందించబడతాయని వివరించారు. ఈ పథకం కింద ఆసుపత్రులకు చెల్లింపులు మోటారు వాహన ప్రమాద నిధి ద్వారా చేయబడతాయి. ప్రమాదానికి కారణమైన వాహనం బీమా చేయబడినట్లయితే బీమా సంస్థలు వ్యయాన్ని భరిస్తాయి.

# సీఎం రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ భేటీ

జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రెండ్స్.. అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి సీఎంతో శంతన్ నారాయణ్ చర్చించారు. అలాగే గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్ అండ్ రీ స్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై వీరిరువురు చర్చించారు. తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని, అందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిచాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎకానమీపై ఏఐ రెవల్యూషన్ ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని ఈ సందర్భంగా శంతను నారాయణ్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# 20 నెలల్లోనే 14 కొత్త డయాలసిస్ కేంద్రాలు

డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 డయాలసిస్ మిషన్లు ఉన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 21,504 మంది కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ బాధితుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డయాలసిస్ కేంద్రాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో 14 కొత్త డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. గతంలో నెలకు సుమారు 40 వేల డయాలసిస్ సెషన్లు జరుగగా... ప్రస్తుతం 66 వేల సెషన్లకు పెరిగాయని మంత్రి తెలిపారు. 675 మంది పేషెంట్లకు నెలకు 10 వేల రూపాయల చొప్పున పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. కిడ్నీ మార్పిడి చేసుకున్న రోగులకు కూడా పింఛన్లు అందించే అంశాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు. కిడ్నీ రోగుల చికిత్సపై సగటున 86 వేల రూపాయల చొప్పున గత 20 నెలల్లో మొత్తం 224 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# ఆ అధికారులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

మార్చాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత వారం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయలేదని నిన్న(మంగళవారం) హైకోర్టు సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ధర్మాసనం ముందు హాజరు కావాలని చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ రోజు కోర్టు ముందు చీఫ్ సెక్రటరీ హాజరయ్యారు. రేపటి(గురువారం)లోగా అధికారులందరినీ బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. న్యాయస్థానం ఆదేశాలతో ఫోకల్ పోస్టుల్లో ఉన్న అధికారులందరినీ రిలీవ్ చేయాలని ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం

చేశారు. మంత్రి సమాధానం ఇస్తున్న సమయంలో సభలో వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళన చేశారు. ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారో సూటిగా చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పలు స్కీమ్‌లలో జరిగిన లోపాలను మంత్రి శ్రీనివాస్ చెబుతున్నారని తెలిపారు. చివరకు.. అధికార, విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే ఆ ప్రశ్నకు సమాధానం వచ్చినట్లుగా ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ప్రకటించారు.

# బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ ప్రయాగ్‌రాజ్ పర్యటన కోసం 50 మంది సిబ్బంది... కేంద్రమంత్రి తీవ్ర ఆగ్రహం


వివాదంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అధికార, వనరుల దుర్వినియోగంపై మండిపడ్డారు. ఈ వ్యవహారం కేంద్రమంత్రి దృష్టికి రావడంతో వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని బంజల్‌కు షోకాజ్ నోటీసు జారీ అయింది. ఇది నిబంధనల ఉల్లంఘన కిందకి వస్తుందని జ్యోతిరాదిత్య సింధియా అన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్..

మార్కాపురం, (ఫిబ్రవరి 25) : వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇవాళ (బుధవారం) దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు.

రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏఏ పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అక్షరాంధ్ర కార్యక్రమం చదువు నేర్చుకునే లబ్ధిదారులందరూ నూరు శాతం ఉత్తీర్ణత



బాపట్ల, ఫిబ్రవరి 25 : అక్షరాంధ్ర కార్యక్రమం చదువు నేర్చుకునే లబ్ధిదారులందరూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యల పై విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్య దర్శి కోన శశిధర్, కమిషనర్ పి రంజిత్ బాషా అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి బుధవారం వీక్షణ సమా వేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వీక్షణ సమావేశంనకు హాజరైనారు. అక్షరాస్యత పెంచడం, డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్– అక్షర ఆంధ్ర కార్యక్రమము ప్రధాన ఉద్దేశ్యం అని కోన శశిధర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో మన రాష్ట్రంలో గత నవంబర్ మాసము నుండి అమలు చేయడమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చదువు నేర్చుకున్న వారు చదవడం, రాయడం మరియు లెక్కలు చేయడం వంటి అంశాలలో ఏమాత్రం పురోగతి సాధించారని అంచనా వేయడానికి ప్రభుత్వం మార్చి 15వ తారీఖున ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. లబ్ధిదారులు వారికి వీలైన సమయంలో పరీక్షా కేంద్రానికి వచ్చి పరీక్షలు రాయవచ్చని ఆయన చెప్పారు. ఈ పరీక్ష 3 గంటల పాటు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తిస్తూ నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ మరియు జాతీయ సార్వత్రిక విద్యాసంస్థ వారు సంయుక్తంగా అధికారికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని ఆయన చెప్పారు. ఈ పరీక్షలను లబ్ధిదారులకు అందుబాటులో వారి గ్రామాల్లోనే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని చదువు నేర్చుకున్న మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. వయోజన విద్య నేర్చుకునే మహిళలకు ఈనెల 28వ తారీఖున ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనా శశిధర్ తెలిపారు. ఈ పరీక్షకు లబ్ధిదారులందరూ హాజరై వారి పురోగతిని పరీక్షించుకొని, మార్చి 15వ తారీకు జరిగే చివరి పరీక్షకు సన్నద్ధం కావాలని, లబ్ధిదారులందరూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్లకు తగు సూచనలు జారీ చేశారు. వయోజన విద్య జిల్లా నోడల్ ఆఫీసు మధుసూదన్ రావు, పిడి డిఆర్డిఏ సింగయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, బాపట్ల డిఎల్డిఓ విజయలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో తాగునీటి పైపులైన్లకు అనుమతులు ఇవ్వండి : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా


పల్నాడు, ఫిబ్రవరి 25 : జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ వంటి పథకాల కింద మంజూరైన రహదారులు, పైపులైన్లు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు.స్థానికకలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అటవీ శాఖ అనుమతులపై కలెక్టర్ కృతిక శుక్లా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 6 మండలాలకు చెందిన 22 తండాల్లో నీటి పైపులైన్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 65 కి.మీ పొడవుతో పైపు లైన్ నిర్మిస్తే 22 తండాలకు తండాలకు తాగునీటి కొరత ఉండదన్నారు. అదే విధంగా పీఎం జన్ మన్ వంటి పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో మంజూరైన రహదారుల నిర్మాణాలు వేగవంతం చేయలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ, జిల్లా అటవీ శాఖ అధికారి ని కృష్ణప్రియ, పంచాయతీ రాజ్ ఇంజనీర్ల ఈ.ఈ కే. ముత్తయ్య,గుంటూరు పంచా యతీ రాజ్ హాజర య్యారు.



## మార్చి 1న గురుకుల లో ప్రవేశ పరీక్షలు


గోకవరం-నేటిసుబోదయ :గోకవరం మండలంలోని వీరలంకపల్లి గ్రామంలో అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం (ఆంగ్ల మధ్యము)లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు మార్చి 8న జరిగే ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు హాజరుకావాలని పాఠశాల ప్రిన్సిపాల్ జోష్న సుజ్ఞానవల్లి తెలిపారు. 6, 7, 8, 9, 10 తరగతిలో మిగిలిన సీట్లకు మార్చి 8న జరిగే ప్రవేశ పరీక్షలకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో రావాలని కోరారు.

## 27న కావేటిగారిపల్లి జడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవం




పులిచెర్ల, ఫిబ్రవరి 25,(నేటి శుభోదయం) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కావేటిగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈనెల 27వ తేదీ శుక్రవారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం లోకనాథ రెడ్డి తెలిపారు . వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉదయం సరస్వతి పూజ, సాయంకాలం మీటింగ్, కల్చర్ ప్రోగ్రామ్స్ నిర్వస్తున్నట్లు అందులో పాల్గొని విజయవంతం చేయాలని హెచ్ ఎం లోకనాథ రెడ్డి కోరారు.

## తెల్లవారుజామున చందోలు ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు



బాపట్ల నేటి శుభోదయ, ఫిబ్రవరి 25 : బాపట్ల సర్కిల్ సీఐ హరికృష్ణ ఆధ్వర్యంలో చందోల్ ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ వారి విధుల్లో భాగంగా ఈరోజు తెల్లవారుజామున ఎన్హెచ్ హైవే 216 రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వెహికల్ డ్రైవ్ నిర్వహించినారు అందులో భాగంగా వాహన పత్రాలు తనిఖీ చేశారు. వాహనదారులతో మాట్లాడి అర్ధరాత్రి సమయంలో నిద్ర వచ్చినప్పుడు సురక్షితమైన ప్రాంతంలో వాహనాన్ని పక్కకు ఆపుకొని విశ్రాంతి తీసుకోమని డబల్ డ్రైవర్ ని మెయింటైన్ చేస్తూ వారి గమ్య స్థానానికి క్షేమంగా చేరమని చెప్పారు. ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ వాటర్ బాటిల్ ఇచ్చి ఫేస్ వాష్ చేపించారు. చందోలు ఎస్సై వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



పులిచెర్ల, ఫిబ్రవరి 25,(నేటి శుభోదయ) :అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీల వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అసోసియేషన్ నాయకులు కోదండయ్య ,ప్రేమ అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహార దీక్ష మూడవ రోజు బుధవారం జిల్లా నాయకులు కోదండయ్య, ప్రేమ, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారి న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు నాయకురాలు ప్రేమలత, సరస్వతి, మోబిన్ తాజ్, సుజాత, శ్యామల, అంగన్వాడి లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బాపట్లలో యెలిశెట్టి వారి అమరాన్ బ్యాటరీల డీలర్షిప్





బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) ఫిబ్రవరి 25 : బాపట్ల పట్టణంలోని జిబిసి రోడ్డులో పాత స్టాండ్ వద్ద పూర్ణా ప్యాలెస్ ప్రక్కన ఎక్సైడ్ బ్యాటరీస్ డీలర్ యెలిశెట్టి మాధవరావు (మధు) కుమారుడు యెలిశెట్టి చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా అమరాన్ బ్యాటరీస్ డీలర్షిప్ ఈరోజు ఉదయం 10.00 గంటలకు ప్రారంభం జరిగింది. గత 25 సంవత్సరాల నుంచి ఎక్సైడ్ డీలర్ షిప్ నడుపుతున్న మధు బాపట్ల ప్రజలకి హోల్సేల్ ధరలకే బ్యాటరీలు అందించటం వారి ప్రత్యేకత ఈరోజు మరో అడుగు ముందుకు వేసి అమరాన్ బ్యాటరీ డీలర్ షిప్ అందిపుచ్చుకున్నారు బాపట్ల ప్రజలకు ప్రతి కస్టమర్ కి హోల్సేల్ ధర ఇవ్వటం వారి ప్రత్యేకత ఈ కార్యక్రమంలో బాపట్లలోని పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమం కు హాజరై చైతన్య కృష్ణకు శుభాభినందనలు అందజేశారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు దంపతులు, తెలుగుదేశం పార్టీ బాపట్ల ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, యెలిశెట్టి మాధవరావు వియ్యంకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాస రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జిట్టా కన్యాకుమారి దంపతులు, బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు గండూరు వీరబ్రహ్మం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమలశెట్టి సాంబశివరావు (సాంబూ), ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావు (కోటి) మరియు బాపట్ల పట్టణంలోని వివిధ షోరూంల యాజమానులు ఈ కార్యక్రమానికి హాజరై చైతన్య కృష్ణకు అభినందనలు అందజేశారు.

## నేటి పేయదూడలే రేపటి పాడి ఆవులు






పులిచెర్ల, ఫిబ్రవరి 25,(నేటి శుభోదయ) :నేటి పేయదూడలే రేపటి మంచి పాడి ఆవులు అవుతాయని పిటిపి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వాసు అన్నారు చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, మతుకువారిపల్లెలో బుధవారం పశుసంతతి పరిశీలన పథకం ద్వారా పేయ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు . తొలుత సర్పంచ్ గిరిధర్ రెడ్డి అలియాస్ ప్రతాప్ రెడ్డి గోపూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ వాసు మాట్లాడుతూ పేయ దూడల పెంపకంతో మంచి పాడి ఆవులు తయారు అవుతాయని తద్వారా మంచి పాలు దిగుబడి పాలలో వెన్న శాతం మాంసకృతులు అధికంగా ఉత్పత్తి చేసి మంచి పాల ధరను రైతులు పొందవచ్చునని అన్నారు. దూడలలో చిన్న వయసు నుంచి నట్టల నివారణ మందు క్రమం తప్పకుండా చికిత్స పొందాలని సూచించారు. పాడి ఆవుల పెంపకం అధిక పాల దిగుబడి పాడి ఆవులకు సోకే వ్యాధులు చికిత్సల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పశువైద్యాధికారి ప్రదీప్, ఆర్ సి పశువైద్యాధికారి ఆదిత్యనాథ్ రెడ్డి, పశువైద్యాధికారి యోగానంద రెడ్డి, పశువైద్యాధికారిణి మౌనిక, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, పిటిసి సూపర్వైజర్ నాగరాజ్, మహేష్, పశువైద్య సిబ్బంది దాము, పురుషోత్తం, మురళి, ముని ప్రకాష్, పాడి రైతులు పాల్గొన్నారు. గోపాలమిత్ర నరసింహులు నిర్వహించిన పశువైద్యం ద్వారా పుట్టినటువంటి పేయదూడలను ప్రదర్శించారు. పేయదూడల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. 24 గంటలు పాడి రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ పశు వైద్య సేవలు అందిస్తున్న గోపాలమిత్ర నరసింహులును ప్రాజెక్టు కోఆర్డినేటర్ వాసు, సర్పంచ్ప గిరిధర్ రెడ్డి ని పశువైద్యాధికారులు సన్మానించారు. పాడి రైతులకు పాల క్యాన్లు పంపిణీ చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం


**-యల్లటూరు శ్రీనివాస రాజు**




రాజంపేట.ఫిబ్రవరి. 25 : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం, మన్నూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గోదా మహాలక్ష్మి సమేత ఐరావత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కొరకు బుధవారం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు దేవాలయ కమిటీ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మామిళ్ళ రవి, మామిళ్ళ మల్లీ, నారామణి, నారదాసు మధు, అనుమలగుండం నాగరాజు, లాతనూరు సుబ్బరాయుడు, సిద్ధంశెట్టి రమణ, పత్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 27వ తేదీ నుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



పులిచెర్ల, ఫిబ్రవరి 25,(నేటి శుభోదయం) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, దేవళంపేట ప్రముఖ ఆలయమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు. ఈ నెల 27వ తేదీ శుక్రవారం నంది మార్చి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈనెల 27వ తేదీ అంకురార్పణ తో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు వాహన సేవలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో అతి ముఖ్యమైన కల్యాణోత్సవం మార్చ్ 5వ తేదీ రథోత్సవం, మార్చి 6వ తేదీ పారువేట మార్చి 7వ తేదీ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని అత్యంత సుందరంగా సంప్రదాయ రీతిలో ముస్తాబు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి ఉభయ దారులు ఆలయ కమిటీ సభ్యులు, ముందుండి అన్ని ఏర్పాట్లు మమ్మదంగా చేస్తున్నారు.




## తెలంగాణమీడియా అకాడమీచైర్మన్ పదవీకాలం రెండేళ్లుపొడిగింపు

**- అకాడమీచైర్మన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ రెడ్డి**

**- అక్రిడిటేషన్లు,ఇళ్లస్థలాలు,హెల్త్ కార్డులు,సంక్షేమంకోసంవిశేషకృషి**

**- జర్నలిజంరంగంలోసుదీర్ఘఅనుభవం ఉన్నశ్రీనివాస్ రెడ్డి,**

**- చెన్నూరి అన్వేషి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మీడియా అకాడమీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కె. శ్రీనివాస్ రెడ్డి పదవీకాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ ఇవాళ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2024, ఫిబ్రవరి 26న రెండేళ్ల కాలానికి గాను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కె.శ్రీనివాస్ రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. కాగా, జర్నలిజంరంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న విశేష కృషిని ప్రభుత్వం గుర్తించి ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, ఆయన మరో రెండేళ్ల పాటు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగనున్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మరియు ఇతర సంక్షేమ పథకాల అమలులో శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించనున్నారు.

# పెద్ద మోదుపల్లి గ్రామంలో విస్తృత స్థాయి పర్యటించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు





ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి ఫిబ్రవరి 25(బేతురంగా, నేటి శుభోదయ) : వత్సవాయి మండలం పెద్దమోదు పల్లి గ్రామంలో పార్టీ క్యాడర్ తో సమావేశం అయ్యారు. గ్రామంలో పార్టీ గురించి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా గ్రామంలో ఏసుప్రభు స్వాములు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా తన్నీరు నాగేశ్వరావు ని శాలువాతో సన్మానించారు.

అనంతరం గ్రామంలో పలువురు ఆరోగ్య సమస్యతో విశ్రాంతి తీసుకుంటున్న వారిని శ్రీలం గంగరాజు కనగాల నాగేశ్వరరావు కళ్యాణం రమేష్ జాల రామారావు సతీమణి మార్తమ్మ పరామర్శించారు. అదేవిధంగా తోటకూర కన్నయ్య కూతురు తోటకూర రాజరాజేశ్వరి ఇటీవల కాలంలో ఎస్ జి టి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటుగా గ్రామ పార్టీ అధ్యక్షుడు కళ్యాణ నాగరాజు, సర్పంచ్ కళ్యాణం విజయలక్ష్మి చలం బాబు, మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగారావు, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి బెజవాడ భిక్షమయ్య, మాజీ సర్పంచ్ కళ్యాణం విద్యాసాగర్, మంగోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లం కిరణ్, బొల్లం హనుమంతరావు, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ మన్నే అప్పారావు, సేలం శ్రీనివాసరావు, సాలే జాను బాబు, యోహాను, శీలం రవీంద్ర, రాయల శీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు 5 వేల మందికి పని కల్పించడమే లక్ష్యం

**- ప్రతి వ్యక్తి రూ.39,375 రూపాయలు వేతనం పొందాలి - 125 రోజులు కనీసం పని దినాల కల్పనకు ప్రణాళిక - పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నిండాలి - మిషన్ మోడ్ తో సిబ్బంది పని చేయాలి - వికసిత్త భారత్ గ్యారెంటీ రోజు కార్ మిషన్ పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు - ఎంపీడీవో చెన్న రాఘవేంద్రనాథ్**






నూజివీడులోని మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో చెన్న రాఘవేంద్రనాథ్ బుధవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చెన్న రాఘవేంద్రనాథ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నూతనంగా వికసిప్త భారత గ్యారెంటీ రోజ్గార్ మిషన్ చట్టంగా రూపొందించింది అన్నారు. ఈ చట్టం ద్వారా ప్రతి వ్యక్తికి కనీసం 125 రోజులు పని దినాలు కల్పించడం, 39,375 రూపాయలు వేతనాలుగా అందించే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు. పూర్వం మాదిరిగా పనులు చేసిన కార్మికులకు వేతనాలు నెలల తరబడి పెండింగులో ఉండవని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు వేతనాలను చెల్లించి, కార్మికుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో జరిగే వికసిత్ భారత గ్యారెంటీ రోజ్గార్ మిషన్ పనులలో 60 రోజులు వ్యవసాయ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అనుబంధంగా పనులు నిర్వహించడం ద్వారా రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. సంపూర్ణ వికసిత్ భారత దేశంగా 2047 నాటికి నూతన ఆవిర్భావం కోసం అన్ని విధాల కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధికి వికసిత్ భారత్ గ్యారెంటీ రోజ్గార్ మిషన్ ఉపకరిస్తుందన్నారు. ఆయా గ్రామాలలో పనులు తీర్మానించిన 15 రోజులలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కొత్త స్కీము పై ప్రజలలో ఉన్న అపోహలను తొలగించాలని, ఆ మేరకు అవగాహన పెంపొందించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రెండు వేల మందికి పనులు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. మండలంలో 5000 మందికి కనీసం పనులు కల్పించేందుకుగాను ప్రతి గ్రామంలో 200 మందికి పనులు కల్పించేందుకు రూపకల్పన చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మన పని అనుకొని అభివృద్ధి పదం వైపు అడుగులు వేయాలన్నారు. కార్మికులకు నిత్యం 307 రూపాయలు అందించడం ద్వారా పేదల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందని వివరించారు. ఈ విషయమై గ్రామీణ ప్రాంతాలలో టాం టాం ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

# అక్రమంగా మూగజీవులను తరలిస్తున్నా వాహనాన్ని పట్టుకున్న గండేపల్లి పోలీస్ లు

కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 25 నేటి శుభోదయం : గండేపల్లి మండలం,జడ్ రాగంపేట, పరిణయ ఫంక్షన్ హాల్ సమీపంలో జాతీయ రహదారిపై మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న వాహనంపై నుండి ఒక మూగ జీవం రోడ్డు మీదకి దూకేయడంతో, అటుగా వెళ్తున్న స్థానికులు . ఆ సంఘటనను చూడడంతో తక్షణమే స్పందించి ఆ మూగజీవానికి ప్రథమ చికిత్స కొరకు పశువుల హాస్పిటల్ కి తరలించారు, స్థానికులు గండేపల్లి పోలీస్ వారికి సమాచారం.ఇవ్వడంతో గండేపల్లి పోలీస్ వారు స్పందించి.ఆ బొలెరో.వాహనంలో ఉన్నటువంటి మిగతా ఏడు మూగజీవాలను. గోశాల కు పంపించి. కేసు నమోదు చేసినట్టు గండేపల్లి ఎస్ ఐ శివనాగబాబు తెలిపారు



# జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 4న ఛలో విజయవాడ కార్యక్రమం

**- జయప్రదం చేయండి....**

**- ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి. ఆంజనేయులు పిలుపు**





ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 25 (బేతురంగా, నేటి శుభోదయ) : అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో మార్చి 4న చలో విజయవాడ కార్యక్రమంలో ప్రతి జర్నలిస్టు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి. ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు జుజ్జువరపు వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు హామీలు ఇస్తున్న వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి జర్నలిస్టుకు 3 సెంట్లు ఇళ్ల స్థలం కేటాయించడంతోపాటు ఇల్లు కూడా మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంబి నాథన్ మాట్లాడుతూ మార్చి 4న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఏపిడబ్ల్యూజేఎఫ్ డైరీ ని నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు కె రత్నబాబు, ఎం శ్రీనివాసరావు, కె మధు, ఎ పవన్, బి వెంకట్, ఆశీర్వాదం, రంగ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న చింతూరు ఏ ఎస్పీ..**




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):పోలవరం జిల్లా చింతూరు డివిజన్ నందు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పి ఇ టి మరియు పిడి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు బహుమతుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతూరు ఏ ఎస్పీ బొడ్డు హేమంత్ పాల్గొన్నారు. చింతూరు మండలం నరసింహాపురం ఆశ్రమ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. క్రీడలు మానవ జీవితంలో ఒక భాగం అని అలాగే విద్యారులు అందరూ క్రీడల్లో ముందుండాలని అన్నారు.క్రీడల వల్ల మనిషి జీవితం ఉల్లాసంగా ఉంటుందని తెలిపారు. అలాగే స్నేహ సంబంధం పెంచుకొని క్రీడలు నిర్వహించాలని ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల స్నేహ సంబంధాలు బలపడతాయి ఆయన తెలిపారు. అదేవిధంగా కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి









బాపట్ల నేటి శుభోదయ, ఫిబ్రవరి 25 : బాపట్ల జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, ఈగల్ చీఫ్ శ్రీ ఆకె. రవి కృష్ణ, ఐపీఎస్ మరియు బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈగల్ సెల్ బాపట్ల అధికారులు మరియు వేదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై భాగ్యరాజు సిబ్బంది సంయుక్తంగా వెదుళ్ళపల్లి సెంటర్ పరిసర ప్రాంతాలలోని పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా "జూరూ నాక్రూ" వంటి టోబాకో సంబంధిత నిషేధిత ఉత్పత్తులు విక్రయిస్తున్నట్టు గుర్తించి సంబంధిత దుకాణదారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానాలు విధించడం జరిగింది. పాఠశాలలు మరియు కళాశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పొగాకు ఉత్పత్తులు విక్రయించడం చట్టవిరుద్ధం. అలాగే 18 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం కూడా నేరం. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసిన వారికి చట్టప్రకారం రూ.200 వరకు జరిమానా విధించబడుతుంది. ఈ సందర్భంగా దుకాణదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి, భవిష్యత్తులో ఇటువంటి నిషేధిత ఉత్పత్తులు అమ్మకూడదని గట్టిగా హెచ్చరించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు మరియు కళాశాల యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి బాపట్ల జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరడమైనది.


# నరసాపురం శ్రీ పరదేశమ్మ అమ్మవారు జాతర మహోత్సవంలో పాల్గొన్న 'రామసేన' సభ్యులు..

**– అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల 25 వేలు నగదు, 600 కిలోల బియ్యం విరాళం**





కోరుకొండ, నేటి శుభోదయ ప్రస్థినిది (ఏ.కె) :తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో బుధవారం ప్రారంభమైన గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వారికి స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్ని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 25 వేలు రూపాయలు నగదు, 600 కిలోల బియ్యం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో



రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, రాయపాటి సత్యనారాయణ, నాగరమేష్, వీరాంజలి, శేషగిరి, అంబటి నాగు, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ సమస్యలు పరిష్కారం కావాలంటే జగన్ సీఎం కావాలి






కడప ఫిబ్రవరి 25 ఫిబ్రవరి 25: గల్ఫ్ సమస్యలు పూర్తిగా పరిష్కారం కావాలంటే వై.యస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఇలియాస్ బి.హెచ్ అన్నారు. జుబైల్: సౌదీ అరేబియా జుబైల్ ( ఈస్ట్రన్ ప్రావిన్స్ ) లో జైతున్ ఎలైట్ హోటల్ లో జుబైల్ కన్వీనర్ మహబూబ్ ఇలాహి ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి నూతనంగా ఏర్పడే కమిటీ సుమారు 35 మంది సభ్యులతో ముఖ్య అతిథిగా వచ్చిన గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ తో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ వై.యస్. జగన్మోహన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గల్ఫ్ ప్రవాసాంధ్రులకు ఏ పి ఎన్ ఆర్ టి ఎస్ ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించాము గతంలో విజా వచ్చిన పిసిసి కొరకు అగ్రిమెంట్ తప్పనిసరి అని ఆలస్యం అయి విజా గడువు ముగిసి చాలా అవస్థలు పడే వారు ఏపీఎన్ఆర్టీఎస్ ద్వారా విజా లేకున్నా కేవలం పాస్ పోర్ట్ ఉంటే చాలు పిసిసి దొరికేటట్లు చేశారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజలతో పాటు ఎన్ ఆర్ ఐ లకు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విమానాశ్రయం ల నుంచి తమ తమ స్వస్థలం వరకు ఉచిత బస్సు ఏర్పాటు చేయడమే కాకుండా ఉచిత క్వారంటైన్ అన్ని వసతులు ఏర్పాటు చేసిన ఘనత వై.యస్. జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని భారతదేశంలో ఉన్న ఏ ముఖ్యమంత్రి ఇటువంటి ఏర్పాటు చేయలేదని తెలుపుతూ వై.యస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే మన సమస్యలకు పూర్తి పరిష్కారం దొరుకుతుంది అని తెలిపారు. జుబైల్ కన్వీనర్ ఇలాహి మాట్లాడుతూ ఇఫ్తార్ తర్వాత 2029 లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కూటమి ప్రభుత్వం అధర్మ పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని పార్ధన చేశారు అని 2029 లో మా అధినేత జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ప్రవీణ్, అబ్రార్, తాజుద్దీన్, జి. సుబ్బారెడ్డి, దశరథ రావు, సత్య, సలాం, నూకరాజు, కిషోర్, జాఫర్, ఫుర్ ఖాన్, రాజు, సతీష్, రాజేంద్ర, రాజేంద్ర, ఫారూఖ్, తదితరులు పాల్గోన్నారు.

# సర్వోదయ వృద్ధా శ్రమాన్ని సందర్శించిన తపస్య పాఠశాల విద్యార్థులు

**– విద్యార్థులు అవ్వ తాతలను రోజు కలుస్తు వారికి ఒంటరితనాన్ని దూరం చేయాలి**

**– సంక్షేమశాఖ పునరావాస అధికారి యం. శ్రీకాంత్ సూచన**

మదనపల్లె ఫిబ్రవరి 25, ఫిబ్రవరి 25 : పీలేరు నియోజకవర్గం కలికిరి కె.రెడ్డివారి పల్లె నందు గల తపస్య పాఠశాలను వికలాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమశాఖ పునరావాస అధికారి యం. శ్రీకాంత్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నేడు వృద్దాప్యంలో వున్న తల్లిదంద్రు లను వారి పిల్లలు వృద్ధాశ్రమాలకు తరలించివేస్తున్నారు. దింతో ఒంటరితనంతో జీవిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి, తమ తల్లి తండ్రులను, తమ పరిదిలో ఉంచుకోవాలని, వారి ఆలనా పాలనా మన కర్తవ్యం అన్నారు. ప్రతి విద్యార్థికి ప్రతిరోజూ వారి అవ్వ తాతలతో తప్పని సరిగా 20 నిమిషాలు గడపేలా సూచనలిచ్చారు. వారి ద్వారా మరింత జ్ఞానం పొందవచ్చని,వారిని ఒంటరిగా లేకుండా సంతోషపరచవచ్చని తెలియజేశారు. తదనం తరం పాఠశాలకు సమీపంలో గల సర్వోదయ వృద్ధాశ్రమాన్ని






విద్యార్థులు సందర్శించి, వారి జీవన విధానం గురించి అడిగి తెలుసు కున్నారు. ఆశ్రయం లో వయో వృద్ధులకు పండ్లు, తిను బండారాలను పంచి పెట్టారు. పాఠశాల కరెస్పాండెంట్ యం.రామాంజులు నాయుడు, పాఠశాల క్యాంపస్ ఇన్చార్జి యం. శివప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ప్రేమలత, ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

# కామర్స్ అధ్యాపకునికి ప్రశంసలు

విశాఖపట్నం.ఫిబ్రవరి25 :డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కాలేజీ (అ),విశాఖపట్నం,కామర్స్ డిపార్ట్మెంట్ లెక్చరర్ అయిన డాక్టర్ జి.అరుణ్ కుమార్ కు ఉత్తమ విద్య మరియు పరిశోధన విభాగంలో "జేష్ఠ ఆచార్య అవార్డు" ను భారత్ ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ , హైదరాబాద్ వారు ప్రధానం చేశారు. ఈ అవార్డు పొందిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు దుస్సాలువ తో అవార్డు గ్రహీతను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ,డాక్టర్ కె.రవిబాబు, డాక్టర్ జి.రాజ్ కుమార్,వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు పాల్గొని, అభినందనలు తెలియజేశారు.




# యువత మారక ద్రవ్యాలకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తు

**-ఎస్సై జి శోభ**




లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 25 :యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ శోభ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో 9 10 ఇంటర్ విద్యార్థులకు మార్గదర్గాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకునే వయసులో గంజాయి డ్రగ్స్ ఇలాంటి వాటికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు చాలా మంది చిన్న వయసులోనే మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు గురవుతున్నారని హెచ్చరించారు అంతేకాకుండా చిన్న వయసులో డ్రగ్స్ అలవాటు పడితే జీవితము సర్వనాశనం అవుతుందన్నారు తల్లిదండ్రులు పిల్లల పైన ఎంతో ఆశలు పెట్టుకుంటారని వారి ఆశలను అడియాసలు చేయొద్దన్నారు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో గొప్పవారు కావాలని ఉద్దేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వారాల రమేష్ ఉపాధ్యాయులు నాగయ్య శివలీల జాఫర్ ప్రదీప్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలిగల్లు ప్రాజెక్టు నీరు 75 చెరువులకు అందించిన ఘనత .మంత్రి



లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 25 : ఆగస్టు మూడో తేదీన వెలుగల్లు ప్రాజెక్టు నుంచి 1. 6 క్యూసెక్కుల నీరు లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాలకు 75 చెరువులకు నీళు అందించిన ఘనత రాష్ట్ర రోడ్డు రవాణా యోజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నుంచి లక్కిరెడ్డిపల్లి మండలంలోని అన్ని చెరువులకు నీరు నింపి రామాపురం చెరువులకు మీరు నింపారని వైసీపీ నాయకులు నీరు రావడంలేదని దుష్ప్రచారం చేయడం సబబు కాదన్నారు ఎవరైతే విమర్శిస్తున్నారు ఆ వైసీపీ నాయకుడు 20 ఎకరాలు వెలిగల్లు ప్రాజెక్టు నీరు సాగు చేశారని ఆయన గుర్తు చేశారు ఇప్పటికైనా ఇలాంటి విమర్శలు చేయకుండా మానుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దీన్నే పాడు పెద్ద చెరువు సంఘం చైర్మన్ మోహన్ రెడ్డి పీరయ్య. ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారికి నేడు పట్టాభిషేక మహోత్సవం

**– మఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి పిలుపు**

బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 25 : బ్రహ్మంగారి మఠంలో 24, 25, 26 తేదీలలో మఠం ప్రాంగణంలో జరుగు నూతన మఠాధిపతి పట్టాభిషేకానికి అందరూ ఆహ్వానితులేనని మఠాధిపతి తమ్ముడు శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తులకు పిలుపునిచ్చారు. నేడు అనగా గురువారం 26 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 1.30 గం.మధ్యలో స్వర్ణ కిరీట ధారణతో మఠాధిపతి సింహాసనం అధిష్ఠించే ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్ణయించిన ముగ్గురు ఆధ్యాత్మికవేత్తలతో కిరీట ధారణ ఉంటుందని ఆయన తెలియజేశారు. గణపతి మండపం ముందు ఏర్పాటు చేయనున్న వేదికపై సింహాసన సమయంలో తదుపరి పల్లకిలో మహాద్వారం దగ్గరకు విచ్చేసి భక్తులకు, శిష్యులకు, జనులకు మఠాధిపతి దర్శనం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సమయంలో మఠాధిపతితో కరచాలనం కానీ ఫోటోలు కానీ మఠాధిపతి ప్రతి నమస్కారం కానీ ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తి ఆధ్యాత్మిక పద్దతిలో అనగా వైదిక ఆగమ శాస్త్ర పద్దతిలో జరుగుతుందన్నారు.



# గ్రామ సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– సింగిల్ విండో చైర్మన్ గుత్తికొండ త్యాగరాజు**



మదనపల్లె ఫిబ్రవరి 25, : మొలకలచెరువు మండలం దేవలచెరువు పంచాయితీ చెన్నుగారి పల్లి నందు ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ రూ. 27 లక్షలు నిధులతో పల్లెరోడ్లు బాగుండాలని కూటమి ప్రభుత్వ లక్ష్యం తో బుధవారం కొబ్బరి కాయ కొట్టి సిసి రోడ్లు ప్రారంభించడం జరిగిందని సింగిల్ విండో చైర్మన్ గుత్తికొండ త్యాగరాజు అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ హరి నారాయణ, పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కె.వి.రమణ, మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు చాన్ బాషా, రవిచంద్ర, రమణారెడ్డి, నాయకులు కేశవరెడ్డి, తిరుమలరెడ్డి, ఎర్రంరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివారెడ్డి, బూత్ కన్వీనర్ కొట్టం శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి, పి శ్రీనివాసులు, రెడ్డప్ప, రమణమూర్తి, బుడుగు శంకర, రాము, నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గుత్తి కొండ త్యాగ రాజు మాట్లాడుతూ గ్రామీణ రోడ్లు అభివృద్ధి చెందినప్పుడు, రైతులు అభివృద్ధి సాధ్యమవు తుందని పేర్కొన్నారు. అలాగే గ్రామాలు ప్రగతి వైపు పయనిస్థాయిని పేర్కొన్నారు.

# 'రాజానగరం నియోజకవర్గంలో కీలకమైన రోడ్ల నిర్మాణాన్ని వేగశీగా పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- అసంపూర్తిగా మిగిలిపోయిన కీలకమైన మూడు ఎన్.డి.బి రోడ్ల నిర్మాణం సత్వరం పూర్తి చేయాలి - ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**




కోరుకొండ, నేటి శుభోదయ (ప్రతినిధి?ఏ.కె) : రాష్ట్ర బడ్జెట్ లో రూ .10 వేల కోట్ల రూపాయలు రోడ్లు భవనాలు శాఖ కి కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, ఆర్‌డబి శాఖా మంత్రి జనార్ధనరెడ్డికి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో ఆయన పాల్గొంటూ, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఏర్పడిన రోడ్ల దుస్థితి పై విరుచుకు పడ్డారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనలో రోడ్లు కూడా విధ్వంసం నకు గురియ్యాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ధ్వంసమైన రోడ్ల నుంచి ముందు గుంతల లేని రోడ్లగా తీర్చిదిద్దారు. రాజానగరం నియోజకవర్గ పరిధిలో కాతేరు నుంచి చినకొండేపూడి వరకు గత ప్రభుత్వ హాయంలో ఆర్‌డబి రోడ్డు మంజూరు అయ్యింది. కోర్టు వివాదాలు , భూ సేకరణ వంటి సమస్యల వల్ల రోడ్డు పనులు మందగించాయి, వెంటనే ఈ రోడ్డు పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రోడ్డు నిర్మాణంలో భాగంగా వేస్తున్న విద్యుత్ స్థంబాలకు అమర్చే వీధి దీపాల నిర్వహణ విషయంలో నిధుల సమస్య వల్ల పంచాయతీ వారు ముందుకు రాలేకపోతున్న నేపథ్యంలో సోలార్ దీపాలు ఏర్పాటు చేస్తే , వీధి దీపాల బిల్స్ చెల్లింపులో సమస్యలు తెలెత్తవని సూచించారు. కోరుకొండ లో బస్ స్టాండ్ నుంచి శ్రీ లక్ష్మి నరసింహస్వామి గుడి వీధిని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 3 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు ను విస్తరించాలని కోరారు. విస్తరణ కోసం ఎలాంటి భు సేకరణ చేయనవసరం లేదని, వెంటనే నిధులు కేటాయించి రోడ్డు వెడల్పు చేయాలని కోరారు. జాతీయ రహదారి మీద ఉన్న నరేంద్రపురం-రాజానగరం జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని,ప్రాణ నష్టం కూడా జరుగుతోందని వెంటనే ఆ జంక్షన్ పై ఓవర్ నిర్మిచాల్సిన అవసరం ఉందని, నిధులు కేటాయించాలని మంజూరు చేయాలని కోరారు. రాజమహేంద్రవరం రూరల్ , రాజమహేంద్రవరం సిటీ , రాజానగరం నియోజకవర్గాల ఈ ప్రాంతం కీలకమని పై ఓవర్ తోపాటు, రోడ్డు సదుపాయం మెరుగు పరచాలని కోరారు. మధురపూడి ,గాడాల, నిడిగట్ల ,దివాన్ చెరువు శ్రీరాంపురం ,శ్రీకృష్ణ పట్నం పుణ్యక్షేత్రం మీదుగా ఒక రోడ్డు నిర్మించాలని కోరారు .దీనివల్ల ఈప్రాంతం లో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెంది ఆవాసాలు ఏర్పడి ఆర్థిక అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాజానగరం మండలం కలవచెర్ల గ్రామంలోని ఇండస్ట్రియల్ పార్క్ నుండి నందరాడ రోడ్డు వరకు మరియు ఇండస్ట్రియల్ పార్క్ నుండి గాదరాడ కెనాల్ రోడ్డు వరకు రోడ్లు నిర్మించాలి . ఇంకా పలు ముఖ్యమైన సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే రాజనగరం నియోజకవర్గంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన ఈ మూడు ఎన్. డి.బి. రోడ్లు(1)రాజానగరం-గాదరాడ రోడ్డు ,(2) కాపవరం-ముగ్గళ్ళ రోడ్డు (3) చినకొండేపూడి -చీపురుపల్లి రోడ్డులను వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు.





# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

**-తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట.ఫిబ్రవరి. 25. : తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను,ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం రాజంపేటమండలం,హెచ్.చెర్లోపల్లె గ్రామం నందు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని,అంకితభావం కలిగిన కార్యకర్తలే,తెలుగుదేశం పార్టీ బలం అని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని,వారానికి ఒకరోజు పార్టీ కోసం కేటాయించి గ్రామ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నాయుడు ,మన్నూరు సొసైటీ చైర్మన్ ముళ్ళగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బరాజు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీమ్,గ్రామ అధ్యక్షుడు దొమ్మరాజు శివరామరాజు, బూత్ కమిటీ మెంబర్ చమర్తి చంద్ర శేఖర్ రాజు,హస్తివారిపల్లె రామ్మోహన్,జై కృష్ణంరాజు, రాజేష్,రామచందర్ రాజు, జగదీశ్వర్ రాజు,ఎల్ఐసి వెంకటరాజు,మాజీ అధ్యక్షులు సుబ్బరాజు నరసింహరాజు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమలాపురం గ్రామం నందు పొలం పిలుస్తోంది

**మండల వ్యవసాయ అధికారి ఏం. సరస్వతి**




కమలాపురం, ఫిబ్రవరి 25: కమలాపురం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమానీ మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో వరి కొర్ర పంటలను పరిశీలించినారు, వరిలో పాటించవలసిన మంచి వ్యవసాయ పద్ధతులను గూర్చి వివరించినారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి వరి సాగును చేసినట్లయితే సాగు ఖర్చును తగ్గించుకొని మంచి ఆరోగ్యవంతమైన అధిక దిగుబడిని పొందడానికి అవకాశం ఉంటుందని రైతులకు తెలియజేశారు. ఏపీ ఎఫ్ ఆర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ ఐడిని కలిగి ఉంటేనే క్రాప్ ఇన్సూరెన్స్, వివిధ ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నుండి లబ్ధి పొందవచ్చుని,, వచ్చే ఖరీఫ్ సాగు చేసే పంటలకు కావలసిన ఎరువులు విత్తనాలు పొందుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ కలిగిన రైతులందరూ తప్పనిసరిగా ఏపీ ఏఐఎంఎస్ యాప్ను డౌన్లోడ్ చేసుకుని వారికి కావలసిన సమాచారమును పొందవచ్చని తెలిపారు.

# పాల డైరీ యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలి



లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి25 : పాల డైరీ యాజమాన్యం డైరీ వద్ద జాగ్రత్తలు పాటించాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగవల రంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం లకిరెడ్డిపల్లి లోని పాల డైరీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పాల డైరీలో జాగ్రత్తలు పాటించకపోతే రాజమండ్రిలో జరిగిన సంఘటనలు జరుగుతాయని పాల డైరీ యాజమాన్యం జాగ్రత్తలు పాటిస్తే ఇలాంటి సంఘటనలు జరగవు అన్నారు అధికారులు పాల డైరీ కేంద్రాలను పరిశీలన చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలు పెరుగు అన్ని ప్రజలకు సక్రమ పద్ధతులు అద్దేటట్టు చూడాలన్నారు.

# ఫిబ్రవరి 27న "చలో విజయవాడ" విజయవంతం చేయండి

**-కడప ఐటిఐలో నిర్వహించిన సమావేశంలో పి డి ఎస్‌యు పిలుపు.**



కడప, చిన్నచౌక్, ఫిబ్రవరి-25- :కడప నగరంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) కళాశాలలో బుధవారం పి డి ఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థుల సమావేశం జరిగింది. ఫిబ్రవరి 27న నిర్వహించనున్న "చలో విజయవాడ" కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పి డి ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న సమావేశంలో విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.6,400 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జి ఒ నంబర్ 77ను రద్దుచేయాలని,రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 4,200 పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, విద్యా రంగానికి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో 10 నుండి 30 శాతం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువును కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నగర నాయకులు మనోజ్, మహేశ్, అఖిల్, సురేష్,సిద్ధార్థ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయండి


**- జిల్లా కలెక్టర్ ను కోరిన ఒంటేరు శ్రీనివాసులరెడ్డి**



ప్రొద్దుటూరు,ఫిబ్రవరి 25, : ప్రొద్దు టూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ ను మంగళవారం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి కోరారు. గతంలో ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీ క్వార్టర్స్లో కేంద్రీయ విద్యాలయం ఉండేదని, అయితే కాలక్రమేణా ఆ విద్యాలయాన్ని రద్దు చేశారన్నారు. దీని ఫలితంగా ప్రొద్దుటూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న పరిశ్రమల ఉద్యోగుల పిల్లలు విద్యా కేంద్ర విద్యాలయ సౌకర్యం పొందలేకపోతున్నారని చెప్పారు. ఎర్రగుంట్ల, చిలంకూరు ప్రాంతాల్లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, జమ్మలమడుగు ప్రాంతంలోని జువారి సిమెంట్స్ , భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్ కంపెనీల్లో వేలాది మంది కేంద్ర ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్ మరియు ప్రైవేట్ రంగ ఉద్యోగులు పనిచేస్తున్నారని , వీరితో పాటు ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్, ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్లలో పనిచేసే రైల్వే ఉద్యోగుల పిల్లలకు కూడా కేంద్రీయ విద్యాలయం లేకపోవడం వల్ల విద్యాభ్యాసంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కావున ఈ విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు సమాన విద్యా అవకాశాలు కల్పించుటకై ప్రొద్దుటూరు కేంద్రీయ విద్యాలయం స్థాపించుటకు అవసరమైన చర్యలు తీసవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులు రమణ, హిందీ భాషా సేవకులు షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానము వార్షికోత్సవం

రాజంపేట.ఫిబ్రవరి. 25. :రాజంపేట మండలం వెంకటరాజంపేటలో వెలసివున్న శ్రీ కనకదుర్గ మహేశ్వర దేవస్థానంలో 32వ వార్షికోత్సవం బుధవారం ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ కనకదుర్గమ్మకు పంచామృత అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక అలంకారంలో శ్రీ కనకదుర్గమ్మ దర్శనమిచ్చారు. ఈ ఆలయం లో భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారని ప్రతి శుక్రవారం ఘనంగా చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద వ్యక్తుల పాల్గొని దేవుని దర్శించుకుంటారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# ఆరోగ్యం



## 100 ఏళ్లు బతకాలంటే అదొక్కటి చాలు..ఫుడ్,నిద్ర,ఒత్తిడి ఇవేవీ కాదు..101 ఏళ్ల డాక్టర్ చెప్పిన రహస్యం

ఈ భూమ్మీద పుట్టిన ఏ మనిషికి అయినా 100 ఏళ్లు ఖచ్చితంగా బతకాలని ఉంటుంది. అది కూడా ఎలాంటి అనారోగ్యాలు లేకుండా నూరేళ్లు హాయిగా జీవించాలని కలలు కంటుంటారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనిషి 75 ఏళ్లు బతకడమే మహా గొప్ప అన్నట్లు అయిపోయిందని తరుచూ చాలామంది అంటుంటారు. అయితే 100 ఏళ్లు బతకాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తినాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలని, మంచి నిద్ర ఉండాలని తరుచుగా నిపుణులు చెబుతుంటారు. అయితే నిజంగా వీటి వల్లే మనిషి ఎక్కువ కాలం జీవిస్తాడా? ఆరోగ్యకరమైన ఆ్షహారం, తక్కువ ఒత్తిడి, తగినంత నిద్ర వంటి వాటిని దీర్ఘాయువుకి ముఖ్యమైనవిగా పరిగణించరని..100 ఏళ్లు బతకాలంటే కావాల్సిందే ఒకే ఒక్కటి అని..అదే చురుకుదనం లేదా యాక్టివ్ గా ఉంటం అని అమెరికాకు చెందిన 101 ఏళ్ల డాక్టర్ జాన్ షార్ఫెన్ బర్గ్ చెబుతున్నారు. యూట్యూబ్ స్టార్ కూడా అయిన షార్ఫెన్ బర్గ్.. 101 ఏళ్ల వయస్సులో కూడా తాను ఆరోగ్యంగా,ఉ ౦డటానికి గల కారణాలు వంటి,తన సుదీర్ఘ జీవితానుభవం నుంచి గ్రహించిన విషయాలను,తాను స్వయంగా అనుసరించే హెల్దీ లైఫ్ స్టైయిల్ టిప్స్ ని ప్రజలతో పంచుకుంటారు. సరళమైన జీవనశైలి మార్పులతో ఎక్కువ కాలం జీవించడం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం కోసం ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తుంటాడు. డాక్టర్ జాన్ షార్ఫెన్ బర్గ్ ప్రకారం దీర్ఘాయువు నిజమైన రహస్యం వ్యాయామమే. శరీరం అలసిపోయేలా ఏదో ఒక శారీరక శ్రమ చేయాలని..ఎక్సర్ సైజ్ మినహా మిగిలిన ఆరోగ్య సూత్రాలన్నీ తక్కువ ప్రాముఖ్యత కలిగినవేనని ఆయన తేల్చి చెప్పారు. అయితే వ్యాయమం అంటే జిమ్ కు వెళ్లి గంటలు గంటు గడపనక్కర్లేదు. ప్రతి రోజూ వాకింగ్, రన్నింగ్, పుషప్స్, జాగింగ్ వంటివి చేస్తూ మీ శరీరాన్ని చలనంలో ఉంచాలి. ఊబకాయంతో బాధపడుతూ కూడా రోజూ వ్యాయమం చేసే వ్యక్తి..సన్నగా ఉండి వ్యాయామం చేయని వ్యక్తి కంటే ఎక్కువ కాలం జీవిస్తాడని డాక్టర్ షార్ఫెన్ బర్గ్ చెబుతున్నారు. ఒక వ్యక్తికి అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, సిగరెట్లు తాగే అలవాటు ఉన్నప్పటికీ అతను రోజూ వ్యాయమం చేస్తే..ఆరోగ్యకరమైన అలవాట్లు ఉండి వ్యాయామం చేయని వ్యక్తి కంటే ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందట. ఒక వ్యక్తికి ఎలాంటి ఆరోగ్యసమస్యలు లేకున్నా అతను శారీరకంగా చురుకుగా లేకుంటే అతని జీవితకాలం ఎక్కువ ఉ ౦డకపోవచ్చని ఆయన తెలిపారు. వాస్తవానికి ఈ రోజుల్లో చాలామంది తమ రోజులో ఎక్కువ భాగం కుర్చీలు,సోఫాలకే అతుక్కుపోతున్నారు. ఫలితంగా శారీరక శ్రమ తగ్గిపోయి అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నారు. అయితే డాక్టర్ జాన్ షార్ఫెన్ బర్గ్ మాటలు ఒక హెచ్చరికలాంటివిగా భావించాలి. మనం శరీరానికి తగినంత శ్రమ ఇవ్వకుంటే దీర్ఘాయువు అనేది ఒక కలగానే మిగిలిపోతుంది.

## సూపర్ హెల్దీ బ్రేక్ ఫాస్ట్ సజ్జ దోశ..






ఇటీవల కాలంలో ప్రజలు ఆరోగ్యంపై ఎక్కువ దృష్టి సారిస్తున్న క్రమంలో మిల్లెట్స్ ను తమ ఆహారంలో ఎక్కువగా భాగం చేసుకుంటున్నారు. పొద్దున్నే తినే బ్రేక్ ఫాస్ట్ నుంచి ప్రతి ఒక్క ఆహారంలో మిల్లెట్స్ ఉంచుకోడానికి ట్రై చేస్తున్నారు. సాధారణంగా మన తెలుగు ప్రజలు పొద్దున్నే తీసుకున్నే బ్రేక్ ఫాస్ట్ ఐటమ్స్ లో దోశ ప్రధానమైనది. కొంతమందికి పొద్దున్నే ప్రతిరోజూ దోశ కావాల్సిందే అయితే దోశ తింటూనే మీరు ఆరోగ్యకరంగా ఉండాలనుకుంటు న్నారా? అయితే ఓ సారి మిల్లెట్స్ లో ఒకటైన సజ్జలతో చేసే దోశ ట్రై చేయండి. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం పొందొచ్చు. సజ్జ దోశ ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తుంది. సజ్జ దోశ తయారుచేయడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

సజ్జ దోశ తయారీకి కావలసిన పదార్థాలు -మినపప్పు -సజ్జలు -ఉప్పు -ఆయిల్ -నీళ్లు.

సజ్జ దోశ తయారీ విధానం -ముందుగా ఒక గిన్నెలో 1 గ్లాసు మినపప్పు, రెండు గ్లాసుల సజ్జలు వేసి ఇవి మునిగేంతవరకు నీళ్లు పోసి కనీసం 3 గంటలు నానబెట్టాలి. -తర్వాత మిక్సీ గిన్నెలో నానబెట్టిన సజ్జలు,మినపప్పు వేసి కొంచెం కొంచెంగా నీళ్లు పోసుకుంటూ దోసె పిండిలా గ్రైండ్ చేసుకోవాలి. ఈ పిండి కొంచెం బరకగా ఉండాలి. -గ్రైండ్ చేసుకున్న పిండిని ఓ గిన్నెలో వేసి 5 గంటలపాటు పులియబెట్టాలి. -తర్వాత పిండిలో రుచికి సరిపడా ఉ ప్పు,నీళ్లు పోసి దోశ పిండిలా కలుపుకోండి. -తర్వాత స్టవ్ మీద పెనం పెట్టి వేడి చెయ్యాలి. పెనం వేడెక్కిన తర్వాత 1 గరిట పిండితో దోశలా స్ప్రెడ్ చేసుకోవాలి. దోశ పోసేటప్పుడు మంటను తక్కువలో ఉంచాలి..దోశ పోసిన తర్వాత పెద్ద మంట పెట్టాలి. దోశ చుట్టూ ఆయిల్ చుక్కలు పోయాలి. దోశ చుట్టూ ఎర్రగా అయిన తర్వాత దాన్ని పెనం మీద నుంచి తీసేయాలి. -సజ్జ దోశను మీకు నచ్చిన చట్నీతో లేదా కొబ్బరికారంతో తిన్నా అద్భుతంగా ఉంటుంది.

## కుందాపుర స్టైల్ చికెన్ ఘీ రోస్ట్

### కర్ణాటక రుచుల్లో రారాజు,జన్మలో మర్చిపోలేని రుచి..ఎలా చేసుకోవాలంటే



కర్ణాటక రాష్ట్రంలోని కుందా పుర ప్రాంతంలో చేసే చికెన్ ఘీ రోస్ట్.. ఒక్కసారి టేస్ట్ చూస్తే జన్మలో వదిలిపెట్టరు. దీని ప్రత్యే కత ఏంటంటే సుగంధ ద్రవ్యాలు, చికెన్‌తో తయారయ్యే ఈ వంట కం కొద్దిగా తీయగా, కొంచెం ఘాటుగా, సుగంధభరితంగా ఉంటుంది. సాధారణంగా విందుల లో లేదా ప్రత్యేక సందర్భాలలో దీనిని తయారు చేస్తుంటారు. మీరు కూడా మీ ఇంట్లో దీనిని సులభంగా తయారుచేసుకోవచ్చు. కుందాపుర స్టైల్ చికెన్ ఘీ రోస్ట్ ని మీ ఇంట్లో తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

కుందాపుర చికెన్ ఘీ రోస్ట్ తయారీకి కావాల్సిన పదార్థాలు -చికెన్ లెగ్ పీసులు -పెరుగు -మెంతులు -కారం -ఉప్పు -పసుపు -జీలకర్ర -కరివేపాకు -మిరియాలు-ధనియాలు -ఎండుమిర్చి -లవంగ మొగ్గలు -దాల్చిన చెక్క -చింతపండు -నెయ్యి -ఉల్లిపాయ చికెన్ ఘీ రోస్ట్ తయారీ విధానం -ముందుగా 10-15 ఎండుమిరపకాయలను అరగంట సేపు నీటిలో నానబెట్టాలి. -తర్వాత అరకేజీ చికెన్ లెగ్ పీస్ ముక్కలను శుభ్రంగా కడిగి అందులో ఒకటిన్నర టేబుల్ స్పూన్ పెరుగు, రుచికి సరిపడా కారం, ఉప్పు, కొద్దిగా పసుపు వేసి మొత్తం ముక్కలకు పట్టేలా బాగా కలిపి దానిని అరగంట సేపు ఫ్రిడ్జ్ లో పెట్టేయండి.-తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో కొద్దిగా మెంతులు, అర టేబుల్ స్పూన్ మిరియాలు, 2 టేబుల్ స్పూన్ల ధనియాలు, 3 లవంగ మొగ్గలు, 1 ఇంచు దాల్చిన చెక్క, కొద్దిగా జీలకర్ర వేసి ఆయిల్ లేకుండానే వేయించుకోవాలి. వేగిన తర్వాత ఈ మసాలాలను మిక్సీ గిన్నెలో వేసి అందులోనే 10 వెల్లుల్లి రెబ్బలు, నిమ్మపండు సైజు చింతపండు,నానిన ఎండుమిర్చి కూడా వేసి కొంచెం నీళ్లు పోసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 50 గ్రాముల నెయ్యి వేసి వేడయ్యాక అందులో 1 ఉల్లిపాయ తరుగు, 1 రెబ్బ కరివేపాకు వేసి ఉల్లిపాయలు రంగు మారిన తర్వాత అందులో ఫ్రిడ్జ్ లో ఉంచిన చికెన్ ముక్కలను వేసి బాగా కలిపి 15 నిమిషాలు మీడియం మంటమీదనే ఉడికించుకోవాలి. -15 నిమిషాల తర్వాత అందులో మిక్సీలో గ్రైండ్ చేసుకున్న మసాలా పేస్ట్ ని వేసి చికెన్ ముక్కలకు అది బాగా పట్టేలా కలిపి ఇందులోనే రుచికి సరిపడా ఉప్పు వేసి 20 నిమిషాలు మీడియం మంటమీదనే ఫ్రై చేసుకోవాలి. అంతే కుందాపుర స్టైల్ చికెన్ ఘీ రోస్ట్ రెడీ.

## సైడ్ డిష్ అక్కర్లేదు,ఒట్టిగానే లాగించేయొచ్చు

### ఆలూ పులావ్ క్షణాల్లోనే ఎలా రెడీ చేసుకోవాలో చూడండి



పులావ్ లో బోలెడు వెరైటీలు ఉంటాయి. అందులో ఆలూ పులావ్ ఒకటి. సుగంధ ద్రవ్యాలు, బంగాళదుంపలు, బాస్మతి బియ్యంతో తయారుచేసే ఆలూ పులావ్ టేస్ట్ సూపర్ ఉ ౦టుంది. ఏ వయస్సు వారైనా సరే లొట్టలేసుకొని తింటారు. దీనికి సైడ్ డిష్ గా ఎలాంటి కర్రీ కూడా అక్కర్లేదు. ఒట్టిగానే దీన్ని ఆస్వాదించవచ్చు. దీనిని తయారుచేయడం కూడా చాలా ఈజీ. బ్యాచిలర్స్ కూడా తమ రూముల్లో దీనిని చాలా సులభంగా తయారుచేసుకోవచ్చు. నిమిషాల్లోనే రెడీ చేసుకోగలిగే ఆలూ పులాన్ ని మీ ఇంట్లో తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

ఆలూ పులావ్ తయారీకి కావలసిన పదార్థాలు -బంగాళదుంప -పచ్చిమిర్చి -ఉల్లిపాయ -పచ్చి బఠాణీ -క్యారెట్ -షాజీరా -బిర్యానీ ఆకు -దాల్చిన చెక్క -ఉప్పు -యాలకలు -జాపత్రి -మరాఠీ మొగ్గ -లవంగ మొగ్గలు -ఆయిల్ -కొత్తిమీర -పుదీనా -బాస్మతి బియ్యం -టమాటో -అల్లం వెల్లుల్లి పేస్ట్ -కారం -గరం మసాలా.

ఆలూ పులావ్ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల ఆయిల్, 1 టీస్పూన్ నెయ్యి వేడి చెయ్యాలి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో 1 టీస్పూన్ షాజీరా, 2 బిర్యానీ ఆకులు, 4 యాలకలు, 1 జాపత్రి, 5 లవంగ మొగ్గలు, 1 మరాఠీ మొగ్గ, 2 ఇంచుల దాల్చిన చెక్క వేసి వేయించుకోవాలి. -మసాలా దినుసులు కొద్దిగా వేగాక అందులో సన్నగా తరిగిన 1 పెద్ద ఉల్లిపాయ చీలికలు, 3 పచ్చిమిరపకాయల చీలకలు వేసి వేపుకోవాలి. ఉల్లిపాయలు వేగాక అందులో కట్ చేసిన 1 కప్పు బంగాళ దుంప ముక్కలు, అరకప్పు క్యారెట్ ముక్కలు, అరకప్పు పచ్చి బఠాణీ, పావు టీస్పూన్ ఉప్పు వేసి కలిపి మూతపెట్టి అప్పుడప్పుడు కలుపుతూ మగ్గనివ్వాలి. -తర్వాత అందులో కట్ చేసిన 2 టమాటలో ముక్కలు, 1 టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి కలుపుకోవాలి. -టమాటో ముక్కలు మగ్గిన తర్వాత అందులో సన్నగా తరిగిన పావు కట్ట కొత్తిమీర తరుగు, పావు కట్ట పుదీనా తరుగు, కొద్దిగా కారం, కొద్దిగా గరం మసాలా వేసి కలిపి అందులో 2 గ్లాసుల కడిగిన బాస్మతి బియ్యం వేసి బాగా కలిపి 3 గ్లాసుల నీళ్లు అందులో పోయాలి. ఇందులోనే రుచికి సరిపడా ఉప్పు వేసి మంటలను మీడియంలో పెట్టి ఉడకని వ్వాలి. -రైస్ లోని వాటర్ ఇగురుతున్నప్పుడు మూతపెట్టేసి తక్కువ మంట మీద 10 నిమిషాలు ఉడికిస్తే రైస్ లోని నీరు ఇగిరిపోతుం ది. అంతే ఆలూ పులావ్ రెడీ. దీనిని ఏ చట్నీ లేకుండానే తినొొచ్చు. రైతా కలుపుకుని తింటే ఇంకా అద్భుతంగా ఉంటుంది.

# సినిమా న్యూస్




# ముందుచూపు తప్పనిసరి అంటోన్న మిల్కీ బ్యూటీ



గ్లామర్ ప్రపంచంలో వెలుగులు ఎప్పటికీ నిలవవని, స్టార్‌డమ్ శాశ్వతం కాదని టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా చేసిన తాజా వ్యాఖ్యలు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అవకాశాలు వరుస పెడుతున్నప్పుడే ఫ్యూచర్ గురించి ఆలోచించాలి, లేకపోతే కెరీర్ చివరి దశలో ఆర్థిక ఇబ్బందులు తప్పవని ఆమె స్పష్టం చేయడం సినీ ఇండస్ట్రీ రియాలిటీకి ఒక రియల్ చెక్‌లా మారింది. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు చూసుకోవాలి 15 ఏళ్ల వయసులోనే వెండితెరకు పరిచయమైన తమన్నా గత రెండు దశాబ్దాలుగా అగ్ర హీరోల సరసన నటిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అయితే ఈ ప్రయాణం కేవలం గ్లామర్, హిట్ సినిమాల వరకే పరిమితం కాలేదని ఆమె చెబుతున్నారు. చేతి నిండా సినిమాలు ఉన్నప్పుడే సంపాదనను సరైన దిశలో మళ్లించాలని, నటీనటుల కెరీర్ ఎప్పుడెప్పుడు మలుపు తిరుగుతుందో చెప్పలేమని, కాబట్టి ముందుగానే ప్రత్యామ్నాయ ఆదాయమార్గాలను ఏర్పరుచుకోవాలంటూ ఆమె చెప్పిన మాటలు ఇండస్ట్రీలోని అస్థిరతను స్పష్టంగా చూపిస్తు న్నాయి. అవకాశాలు తగ్గాక ఆర్థిక సమస్యలు తప్పవు సినిమా రంగం వెలుగుల ప్రపంచమే అయినా, అవకాశాలు తగ్గిన తర్వాత చాలామంది కళాకారులు ఎదుర్కొనే ఆర్థిక సమస్యలు కొత్తవి కావు. ఒకప్పుడు టాప్‌లో ఉన్నవారు కూడా తరువాతి కాలంలో ఇబ్బందులు పడిన సంఘటనలు చాలానే చూశాం. ఈ నేపథ్యంలో తమన్నా చేసిన వ్యాఖ్యలు యువ నటీనటులకు హెచ్చరికలా మారాయి. కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడే ఫ్యూచర్ కోసం బలమైన ఆర్థిక ప్రణాళిక అవసరమని ఆమె సూచిస్తున్నారు. తండ్రి వల్లే ఈ క్రమశిక్షణ అయితే తనకు ఈ దూరదృష్టి రావడం వెనుక తన తండ్రి పాత్ర ఎంతో కీలకమని తమన్నా స్పష్టం చేశారు. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలి రోజుల నుంచే తన ఆర్థిక వ్యవహారాలన్నీ తన తండ్రే చూసుకున్నారని.. ఖర్చు, పొదుపు, పెట్టుబడుల విషయంలో ఆయన చూపిన క్రమశిక్షణే తనను ఈ స్థాయిలో నిలబెట్టిందని తమన్నా పేర్కొన్నారు. తన తండ్రి నేర్పిన పాఠాలే తనను రియల్ ఎస్టేట్, జ్యువెలరీ బిజినెస్ లాంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చేశాయని,కుటుంబం నుంచి వచ్చిన మార్గనిర్దేశమే తనకు భరోసానిచ్చిందని తమన్నా వెల్లడించారు. ప్రస్తుతం యాక్టింగ్‌తో పాటు సొంతంగా జ్యుయలరీ బిజినెస్ ను రన్ చేస్తున్న తమన్నా, కెరీర్ ఎంత బిజీగా ఉన్నా ఆర్థిక ప్రణాళిక విషయంలో రాజీ పడనని చెబుతున్నారు. ఇండస్ట్రీలో మంచి ఫామ్ ఉన్నప్పుడే ఫ్యూచర్ కోసం పునాది వేసుకోవాలని తమన్నా ఇచ్చిన మెసేజ్ కేవలం నటీనటులకే కాదు, అన్ని రంగాల వారికి కూడా వర్తించేదే. స్టార్‌డమ్ కంటే స్థిరమైన భవిష్యత్తే ముఖ్యమని ఆమె వ్యాఖ్యలు మరోసారి గుర్తుచేశాయి.

# ఫుడీ అంటూనే గ్లామర్ తో కట్టిపడేస్తున్న శాన్వీ!




కన్నడ బ్యూటీ శాన్వీ శ్రీవాస్తవ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులను అలరిస్తుంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తను తింటున్న ఫుడ్‌ను ఎంజాయ్ చేస్తూనే, అదిరిపోయే గ్లామరస్ డ్రెస్సులో శాన్వీ మెరిసిపోయింది. నేను, నా ట్రావెల్ ప్లాన్స్, నా ఫుడ్.. అప్పుడే దేన్నో మిస్ అవుతున్నట్టు ఉంది అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోల్లో శాన్వీ అందం, స్టైల్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. శాన్వీ అంటే కేవలం సినిమాలే కాదు, తన లైఫ్ స్టైల్‌ను కూడా చాలా ఎంజాయ్ చేస్తుంది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో తను ఫుడ్ తింటూ కొన్ని క్యూట్ ఫోటోలను పోస్ట్ చేసింది. సాధారణంగా హీరోయిన్లు డైట్ అంటూ ఫుడ్‌కు దూరంగా ఉంటారు, కానీ శాన్వీ మాత్రం తను ఒక పక్కా 'ఫుడీ' అని నిరూపించుకుంది. తనకు నచ్చిన పదార్థాలను ఆరగిస్తూ, ఆ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది. ఆ ఫోటోల్లో ఆమె ముఖంలో కనిపిస్తున్న ఎక్స్‌ప్రెషన్స్ చూస్తుంటే, ఆమె ఫుడ్‌ను ఎంతగా ఇష్టపడుతుందో క్లియర్‌గా అర్థమవుతోంది. కేవలం ఫుడ్ ఫోటోలే కాదు, అందులో శాన్వీ వేసుకున్న గ్లామరస్ డ్రెస్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మోడ్రన్ అవుట్‌ఫిట్‌లో శాన్వీ చాలా ఎలిగెంట్‌గా కనిపిస్తోంది. ఇక తన ట్రావెల్ డైరీస్‌లో భాగంగా తీసుకున్న ఈ ఫోటోల్లో ఆమె లుక్ పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. ఒకవైపు ఫుడ్ మీద ఇష్టం చూపిస్తూనే, మరోవైపు తన గ్లామర్‌తో కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తోంది. ఆ డ్రెస్సులో ఆమె స్టైలిష్ పోజులు చూస్తుంటే, ఒక ప్రొఫెషనల్ మోడల్‌ను చూసినట్టే ఉంది. అందుకే నెటిజన్లు "శాన్వీ.. తిండిలోనూ, అందంలోనూ నీ తర్వాతే ఎవరైనా" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఈ ఫోటోలకు శాన్వీ ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు అందరిలోనూ కుతూహలం కలిగిస్తోంది. నేను, నా ప్రయాణాలు, నా తిండి.. కానీ ఏదో ఒకటి అప్పుడే మిస్ అవుతున్నట్టు అనిపిస్తోంది అని రాసుకొచ్చింది. ఆ మిస్ అవుతున్న 'ఒక్కటి' ఏమై ఉంటుంది అని ఫ్యాన్స్ ఆరా తీస్తున్నారు. ఇక అది తన షూటింగ్‌ల గురించా? లేక తనకి ఇష్టమైన వ్యక్తి గురించా? అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఏది ఏమైనా, తన ట్రావెల్ అండ్ ఫుడ్ మూమెంట్స్‌ను ఇంత అందంగా కెమెరాలో బంధించి ఫ్యాన్స్‌కు ట్రీట్ ఇచ్చింది శాన్వీ. శాన్వీ షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోలు ఆమె అందాన్ని, ఆహారం పట్ల ఉన్న ఇష్టాన్ని రెండింటినీ అద్భుతంగా చూపిస్తున్నాయి. త్వరలోనే ఈ బ్యూటీ మరిన్ని మంచి సినిమాలతో మన ముందుకు రావాలని కోరుకుందాం.

# గ్లామర్ లుక్ తో కట్టిపడేస్తున్న రుక్మిణి వసంత్



కన్నడభామ రుక్మిణి వసంత్ అంటే మనకు వెంటనే గుర్తొచ్చేది 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాలో ఆ అమాయ కపు చూపులు, పక్కింటి అమ్మాయిలాంటి రూపం. కేవలం నటన తోనే మెప్పించగలదు అనుకున్న ఈ బ్యూటీ, తాజాగా తనలోని గ్లామర్ యాంగిల్‌ను పరిచయం చేసి అందరినీ ఆశ్చర్య పరిచింది. ఒక అవార్డు ఫంక్షన్‌లో మెరిసిపోతూ తను చేసిన సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్. పద్ధతిగా కనిపించే రుక్మిణి, ఒక్కసారిగా స్టైలిష్ అవతారంలోకి మారడంతో ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. వివరాలు ఇలా వున్నాయి .. రుక్మిణి వసంత్ అనగానే ఇప్పటివరకు మనం ఒక డీసెంట్, పెర్ఫార్మెన్స్ ఓరియంటెడ్ హీరోయిన్‌గానే చూశాం. కానీ తాజాగా జరిగిన ఒక అవార్డు వేడుకలో ఆమె ఎంట్రీ ఇవ్వగానే అందరి కళ్ళు ఆమె మీదే నిలిచిపోయాయి. ఇక ఇప్పటివరకు సింపుల్ లుక్స్‌లో కనిపించిన ఈ కన్నడ కస్తూరి, తన స్టైల్ మార్చి 'నేను గ్లామర్ రోల్స్ కూడా చేయగలను' అని చెప్పకనే చెప్పింది. రెడ్ కార్పెట్ మీద ఆమె నడుచుకుంటూ వస్తుంటే, అక్కడ ఉన్న కెమెరాలన్నీ ఆమె వైపే తిరిగాయి. తన కాన్ఫిడెన్స్, ఆ ఎలిగెన్స్ చూసి నెటిజన్లు "రుక్మిణిలో ఇంతటి గ్లామర్ దాగి ఉందా?" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఆ వేడుకలో రుక్మిణి ధరించిన డ్రెస్ గురించి ఇప్పుడు ఫ్యాషన్ ప్రియులు ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. లేత షాంపేన్ గోల్డెన్ కలర్ గౌనులో ఆమె ఒక దేవకన్యలా మెరిసిపోయింది. ఆ డ్రెస్ డిజైన్ కూడా చాలా రిచ్‌గా ఉంది. ఆఫ్–షోల్డర్ స్టైల్‌తో పాటు డీప్ నెక్ లైన్ ఉండటంతో ఆమె లుక్ మరింత గ్లామరస్‌గా మారింది. డ్రెస్ అంతా మెరిసిపోయే చిన్న చిన్న మెరుపులు, నడుము భాగంలో ఉన్న సున్నితమైన ఎంబ్రాయిడరీ వర్క్ ఆమెకు ఒక రాయల్ లుక్‌ను ఇచ్చాయి. ఆ డ్రెస్ ఆమె బాడీ షేప్‌కు తగ్గట్టుగా పర్ఫెక్ట్‌గా సెట్ అవ్వడంతో, రుక్మిణి ఆ ఫోటోల్లో చాలా స్టైలిష్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం రుక్మిణికి సంబంధించిన ఈ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా షేర్ అవుతున్నాయి. కేవలం కన్నడలోనే కాకుండా తెలుగు, తమిళ ప్రేక్షకులు కూడా ఆమె అందాన్ని పొగుడుతున్నారు. నటనలో ఇప్పటికే తన సత్తా చాటిన ఈ బ్యూటీ, ఇప్పుడు గ్లామర్ పరంగా కూడా మార్కులు కొట్టేయడంతో పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఆమె తలుపు తట్టే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో కమర్షియల్ సినిమాల్లో కూడా రుక్మిణిని ఇలాంటి బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ లుక్స్‌లో చూడాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. ఈ ఒక్క గ్లామర్ టచ్‌తో సౌత్ ఇండియాలో తన క్రేజ్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్లిందనే చెప్పాలి.

# యంగ్ డైరెక్టర్..ఇది కదా జర్నీ అంటే!



సినిమా ఇండస్ట్రీలో ఎవరి లైఫ్ ఎలా టర్న్ అవుతుందో ఎవరూ చెప్పలేరు.. రాత్రికి రాత్రే జీవితాలు తారుమారయ్యే రంగం ఏదైనా ఉందంటే అది సినిమా రంగమే. ఇక్కడ రాత్రికి రాత్రే అద్భుతాలు చేసిన వారున్నారు. అలాగే కనుమరుగైన వారు కూడా ఉన్నారు. అయితే టాలెంట్ ఉంటే వారి లైఫ్ ఎప్పటికైనా ఊహించని స్థాయికి వెళుతుందన్నది అందరికి తెలిసిందే. సినిమా ఇండస్ట్రీలో టాలెంట్, అదృష్టం రెండూ ఉంటే వారి లైఫ్ ఊహించని స్థాయికి చేరుకుంటుందన్నది చాలా మంది విషయాల్లో నిజమైంది. యంగ్ డైరెక్టర్ టర్న్డ్ క్రేజీ హీరో ప్రదీప్ రంగనాథన్ విషయంలో ఇప్పుడు అక్షరాలా ఇదే జరిగి అందరిని ఆశ్చర్యపరుస్తోంది. ఏడేళ్ల జర్నీలో ప్రదీప్ అద్భుతాలు చేసి చూపించాడు. ఊహించని స్థాయికి చేరుకున్నాడు. వివరాల్లోకి వెళితే...కోలీవుడ్ యంగ్ క్రేజీ డైరెక్టర్ కమ్ హీరోల్లో ఇప్పుడు రైజింగ్‌లో ఉన్న స్టార్ ప్రదీప్ రంగనాథన్. చెన్నైలోని ఓ సాధారణ మధ్యతరగతి ఫ్యామిలీకి చెందిన ప్రదీప్ ఇంజినీరింగ్ పూర్తయ్యాక ఆయన తండ్రి రన్ చేస్తున్న జిరాక్స్ షాప్‌ని నడుపుతూ స్నేహితుల సహాయంలో షార్ట్ ఫిలింస్ చేస్తుండేవాడు. వాట్సప్ కాదల్, యాప్ లాక్ షార్ట్ ఫిలింస్‌తో పాపులర్ అయిన ప్రదీప్ రంగనాథన్ 2019లో రవిమోహన్ (జయం రవి), కాజల్ అగర్వాల్ జంటగా 'కోమాలి' సినిమా చేశాడు. ఇది అతని ఫస్ట్ డైరెక్టోరియల్ మూవీ. దీనికి రైటర్‌గా, డైరెక్టర్‌గా తను అందుకున్న పరితోషికం అక్షరాలా రూ.50 లక్షలు మాత్రమే. తను రూపొందించిన –యాప్ లాక్– షార్ట్ ఫిల్మ్ స్టోరీనే 'లవ్ టుడే'గా చేసి బ్లాక్ బస్టర్ హిట్‌ని డైరెక్టర్‌గా, హీరోగా అందుకుని అందరిని ఆశ్చర్యపరిచాడు. ఈ సినిమా రిలీజ్‌కు ముందు తనకు దక్కిన పారితోషికం రూ.70 లక్షల నుంచి 80 మధ్యలో.. అయితే సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ వారు ప్రదీప్‌కు మరింత మొత్తాన్ని అందించడంతో ఈ మూవీకి తను అందుకున్న పారితోషికం రూ.1.50 కోట్లు చేరింది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .